ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

పెద్దపల్లి టౌన్ : మాట్లాడుతున్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 25: ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని కేంద్ర ఎరువులు, కర్మాగారాల శాఖామంత్రి పురుషోత్తం రూపాలా అన్నారు. బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర ఆదివారం పెద్దపల్లికి చేరిందిన జెండా చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి మాట్లాడారు. దేశ ప్రధానిగా మోడీ తీసుకుంటున్న నిర్ణయాలతో బలమైన ఆర్థిక శక్తిగా భారతదేశం ఎదిగిందన్నారు. దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను తుంగలో తొక్కా లన్నారు. శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో దూసుకుపోతున్న దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన నరేంద్రమోడీకి మూడోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు కేంద్రమంత్రికి స్వాగతం పలికారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీ తీశారు. ఇక్కడ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, నాయకులు సోగాల కుమార్, రావుల రాంనాథ్, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రామగిరి, ఫిబ్రవరి 25: కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే వస్తుందని కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల పేర్కొన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా సెంటినరీకాలనీలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, నాయకులు ముల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

జూలపల్లి, ఫిబ్రవరి 25 : వెంకట్రావ్‌పల్లి, కాచాపూర్, కుమ్మరికుంటలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్‌తోపాటు, నేతలు రైతులతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్‌ను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. ఇక్కడ పార్టీ నాయకులున్నారు.

ధర్మారంలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర

ధర్మారం,ఫిబ్రవరి25: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఇక్కడ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా మాట్లాడారు.

న్యూడెమొక్రసీ నేతల నివాళి

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 25: సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అనుబంద పీవైఎల్ నాయకులు కత్తెరమల్ల పోచన్న, ఆరుముళ్ల భూమన్నల వర్ధంతిని పురస్కరించుకోని ఆదివారం రామగుండం హౌసింగ్‌బోర్డు వద్ద ఉన్న పోచన్న స్మారక స్థూపం వద్ద సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ, అనుబంధ సంఘాల నాయకులు నివాళులర్పించారు. జెండా ఆవిష్కరించి మౌనం పాటించారు. ఇక్కడ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఐ కృష్ణ, జిల్లా అధ్యక్షుడు ఈ నరేశ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేశ్, పీవైఎల్ రాష్ట్ర నాయకులు ఆరుముళ్ళ తిరుపతి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు చంద్రయ్య, నాయకులు పైడిపల్లి రమేశ్, బొంతు ఆనంద్, గిట్టే శంకర్, తమ్మనవేని రాజకొమురయ్య, లింగంపల్లి శంకర్, ఎండీ రఫీక్, నర్సయ్య ఉన్నారు.

జిగేల్ మంటున్న రమేశ్ నగర్

- **మాజీ ఎమ్మెల్యే కోరుకంటి కృషితో జంక్షన్ సుందరీకరణ**

కోల్‌సిటీ, ఫిబ్రవరి 25: గోదావరి ఖనిలోని రమేశ్‌నగర్ జంక్షన్ జిగేల్ మంటున్నది. సుందరీకరణ పనులు పూర్తికావడంతో కొత్త కళను సంతరించుకున్నది. గుర్రాల ప్రతిమలు, వాటర్ ఫౌంటేన్లతో సరికొత్తగా కనిపిస్తున్నది. రాత్రివేళ రంగు రంగుల దీపాల వెలుగుల్లో జిగేల్‌మంటూ నగరవాసుల మదిని దోస్తున్నది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి ఈ చౌరస్తా సుందరీకరణకు రామగుండం బల్దియా నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేయించారు. ఎన్నికల ముందర శంకుస్థాపన చేశారు. చకచకా పనులు చేశారు. అయితే ఎలక్షన్ కోడ్ రావడంతో పనులు నిలిపివేశారు. కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభించి ఇటీవలే పూర్తి చేశారు. కాగా, చౌరస్తా సుందరీకరణకు కృషి చేసిన చందర్‌కు స్థానికులు కృతజ్ఞతలు చెప్పారు.

గోదావరిఖని రమేష్‌నగర్‌లో పూర్తయిన జంక్షన్ నిర్మాణం

గ్రామాల అభివృద్ధికి కృషి

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, ఫిబ్రవరి 25: గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. గుండ్లపల్లి లో రూ.10లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. గ్రామాల్లో బురద రోడ్లు లేకుండా తన హాయంలో అంతర్గత సీసీ రోడ్లకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, నాయకులు బైరి రవిగౌడ్, పిట్టల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సద్గురు సంతు రవిదాస్ మహారాజ్ జయంతి

రామగిరి, ఫిబ్రవరి 25: సద్గురు సంతు రవిదాస్ మహారాజ్ జయంతి ఉత్సవాలు మండలంలోని రామయ్యపల్లి, బుధవారంపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంతు రవిదాస్ భక్తి మార్గ సౌత్ ఇండియా కమిటీ మెంబర్ కన్నూరి శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవంకు ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొంరయ్య ముఖ్యతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవునూరి శ్రీనివాస్ రజిత, ఉప్పరి సంఘం నాయకులు కాటుపల్లి శంకర్, కన్నూరి మల్లేశ్, గాండ్ల అనిల్, సమ్మయ్య, రాహుల్, మల్లయ్య, రాకేష్, అవిలాశ్ పాల్గొన్నారు.

ముగ్గురు చిన్నారులపై
కుక్కల దాడి

- **మూడేండ్ల బాలుడికి తీవ్ర గాయాలు**

రామగిరి ఫిబ్రవరి 25 : కల్వచర్ల పంచాయతీ పరిధిలోని కృష్ణానగర్‌లో ఆదివారం వీధి కుక్కలు ముగ్గురు చిన్నారులపై దాడి చేశాయి. ఇందులో యేసు అనే మూడేండ్ల బాలుడు తీవ్రంగా గాయపడగా చికిత్స కోసం కరీంనగర్ దవాఖానకు తరలిచారు. అదే గ్రామంలోని పాతబస్తీకి చెందిన కాట మోక్షిత్‌గౌడ్, కొలిపాప సాన్వికపై కుక్కలు దాడి చేశాయి. వీరి కండ్లు, ముఖానికి గాయాలు కాగా కు టుంబీకులు చికిత్స కోసం కరీంనగర్ దవాఖానకు తరలిం చారు. ఇటీవలి కాలంలో కుక్కలు స్వైరవిహారం చేస్తుండడం తో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

ఖోఖో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 25 : ఖో-ఖో శిక్షణకు క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లాయువజన క్రీడల శాఖ అధికారి వై సురేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మంజూరైన ఖేలో ఇండియా సెంటర్‌ను సుల్తానాబాద్‌లోని తెలంగాణ క్రీడా ప్రాంగణం మినీ స్టేడియం గ్రౌండ్‌లో ఇటీవల ప్రారం భించినట్లు తెలిపారు. అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్‌యాదవ్ ఆధ్వర్యంలో శిక్షణ ఉంటుందని వివరించారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సెల్ నంబర్ 7995078488లో సంప్రదించాలని సూచించారు.

పోగొట్టుకున్న నగదు, బంగారం అప్పగింత

బంగారు ఆభరణాలు బాధితురాలికి అప్పగిస్తున్న సీఐ కృష్ణ

పెద్దపల్లి టౌన్/పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 25: పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంటలో జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతరకు కాగజ్‌నగర్‌కు చెందిన కోమరోజు కమల కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం వచ్చారు. అదే రోజు రెండు తులాల బంగారు ఆభరణాలు, రూ. 3వేలు పోగొట్టుకుంది.అక్కడి పోలీసులకు సమాచారం ఇవ్వగా మైక్‌ల ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తుర్కలమద్దికుంటకు చెందిన చల్లోజు కవితకు బంగారు ఆభరణాలు, నగదు దొరికాయి. ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల రాజయ్య, వైస్ చైర్మన్ బ్రాహ్మణపల్లి నర్సయ్య ఆదివారం పెద్దపల్లి లోని సీఐ కార్యాలయానికి వచ్చి బంగారు ఆభరణాలు, నగదు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణ, ఎస్ఐ లక్ష్మణరావు బాధితులకు తిరిగి ఇచ్చేలారు. చల్లోజు కవిత-సత్యనారాయణ దంతులను అభినందించారు.

సుల్తానాబాద్‌కు ఆధార్ సెంటర్ మంజూరు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 : కొంత కాలంగా సుల్తానాబాద్‌లో ఆధార్ సెంటర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఊరట లభించింది. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు చొరవతో సుల్తానాబాద్‌కు ఆధార్ సెంటర్‌ను మంజూరైనట్లు తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆధార్‌లో మార్పులు, చేర్పులకు పెద్దపల్లికి వెళ్లాల్సి వచ్చేదని, ఇక నుంచి అవస్థలు తప్పుతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఏఐటీయూసీ కృషి ఫలితంగానే...

గోదావరిఖని, ఫిబ్రవరి 25:ఏఐటీయూసీ కృషి ఫలితంగానే సింగరేణి కార్మికులకు బీమా పరిహారం చెల్లించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎం రేవంత్‌రెడ్డి ఎదుట యాజమాన్యంతో ఒప్పందం చేసుకొనేందుకు ముందుకు వచ్చినట్లు యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. మూడేళ్ల క్రితం ఎస్ఆర్‌పీ-3 గనిలో ప్రమాదం జరిగి నలుగురు కార్మికులు మరణిస్తే కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేయడం, పలు దఫాలుగా యాజమాన్యం, అన్ని బ్యాంకులను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోరగా యూబీఐ మాత్రమే ముందుకు వచ్చినట్లు తెలిపారు. సింగరేణి కార్మికులకు ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీలో ఖాతాలు ఉన్నాయని, ఆయా బ్యాంకు అధికారులు కూడా కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికుల ఖాతాలను యూబీఐకి బదిలీ చేసుకుంటారని పేర్కొన్నారు.

గర్రెపల్లిలో హుండీ లెక్కింపు

సుల్తానాబాద్‌రూరల్,ఫిబ్రవరి 25:మండలంలోని గర్రెపల్లి తిరుమల్లయ్య గుట్ట వద్ద జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతర హుండీలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం లెక్కించారు. హుండీ, ఇతర మార్గాల దావరా రూ. 4.50 లక్షల ఆదాయం వచ్చినట్లు జాతర కమిటీ సభ్యులు తెలిపారు.

బోర్లు మంజూరు

ముత్తారం, ఫిబ్రవరి 25: మండలంలోని సీతంపేట గ్రామంలో పెరికవాడ, శ్మశానవాటికకు నీటి సౌకర్యం కోసం మండల ఫండ్ నుంచి బోర్లు మంజూరైనట్లు ఎంపీపీ జక్కుల ముత్తయ్య తెలిపారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు ఆదివారం కొబ్బరికొట్టి ఆయన పనులను ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతు పెరికవాడకు రూ. 3. 87లక్షలు, శ్మశాన వాటికకు రూ. 2.90 లక్షలతో ఈ పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నీటి సౌకర్యం కల్పించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మద్యం మత్తులో ఆత్మహత్య

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 25: పట్టణంలోని చైతన్యపురికాలనీ శివారులో ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి ఎన్టీపీసీ వైపు వెళ్తున్న రైల్వే ట్రాక్‌పై బొగ్గు రైలుకిందపడి శనివారం మృతి చెందిన స్థానిక ప్రగతినగర్‌కు చెందిన పస్తం అశోక్(27) మద్యంకు బానిసతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎన్టీపీసీ ఎస్ఐ టీ ఉదయ్‌కిరణ్ తెలిపారు. మృతుడు తన భార్యతో మనస్పర్థలు వచ్చి విడివిడిగా ఉంటున్నారు. దీంతో మద్యంకు అలవాటు పడిన అశోక్ మద్యం మత్తులో జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్యకు పాల్పడగా మృతదేహం రెండు ముక్కలైంది. మృతుడికి ఒక కూతురు ఉంది. మృతుని సోదరుడు పస్తం సారయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టారు.

'విశ్వకర్మ యోజన'లో చేర్చాలి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 25: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న విశ్వకర్మ యోజన పథకంలో గాండ్ల తిలకులను చేర్చాలని గాండ్ల తిలకుల యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెక్కల నగేశ్, రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు జక్కం రమాదేవిలు కేంద్ర ఎరువులు, కర్మాగారాల శాఖ మంత్రి పురుషోత్తం రూపాలాను కోరారు. జిల్లాకు వచ్చిన కేంద్రమంత్రిని గాండ్ల తిలకుల సంఘం నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సత్కరించారు. గాండ్ల కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ యువతకు వృత్తి, శిక్షణ ఇప్పించాలని విన్నవించారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో పొన్నూరు స్వప్న, జక్కం స్వరూప, వెన్నంపల్లి శరత్, మహేశ్, శివంగారి సతీశ్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

మార్చి 3న సమావేశం

పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి సీపీఐ, అనుంబంధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు మార్చి 3న జరిగే జనరల్ బాడీ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తెలిపారు. ఆదివారం సదానందం మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ సీపీఐ జనరల్ బాడీ సమావేశం మార్చి 3న, గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే, కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గలైన ధర్మపురి, రామగుండం, పెద్దపల్లి, మంథని, బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల, జిల్లా కార్యదర్శులు, ముఖ్య నాయకులు, ప్రజా సంఘాల నాయకలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్/కార్పొరేషన్/కొత్తపల్లి, ఫిబ్రవరి 25: నగరంలోని సప్తగిరికాలనీలో ఈనెల 27న సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు గిరిజన నాయకుడు భూక్యా తిరుపతి నాయక్ తెలిపారు. జయంతి వేడుకల ఏర్పాట్లను ఆదివారం ఆయన సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ, సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ రూప్‌సింగ్, మేయర్ సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి-హరిశంకర్, కార్పొరేటర్లు హాజరవుతారని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

కొమురవెల్లిలో మాజీ ఎమ్మెల్యే దాసరి పూజలు

మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పెద్దపల్లి, ఫిబ్రవరి25: కొమురవెల్లి మల్లన్నను ఆదివారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా భార్య పుష్పలత, కొడుకు ప్రశాంత్‌రెడ్డి కోడలు మమతారెడ్డి, మనుమలతో కలిసి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలుచోట్ల దాసరి జన్మదిన వేడుకలు జరిపారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కౌన్సిలర్లు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, కనుకుర్తి కార్తీక్, కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, ఫహీం, మాజీ ఎంపీటీసీ వైద శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు. స్థానిక స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ పెద్దపల్లి ఎంపీపీ బండారి ప్రవంతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

దాసరికి శుభాకాంక్షల వెల్లువ..

మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదివారం రాత్రి తన నివాసంలో బీఆర్ఎస్ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. మనోహర్‌రెడ్డికి పలువురు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులు, నాయకులు బండారి శ్రీనివాస్, బాలాజీరావు, నూనేటి సంపత్, సలేంద్ర కొమురయ్య, ఉప్పు రాజ్‌కుమార్, శ్రీధర్, కొయ్యడ సతీష్, శ్రీనివాస్, రాంచంద్రారెడ్డి, మధు పాల్గొన్నారు.

ఓదెల, ఫిబ్రవరి 25: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి, నాయకులు ఆకుల మహేందర్, ఆళ్ల రాజిరెడ్డి, ఆరెల్లి మొండయ్య గౌడ్, గుగులోతు దేవిలాల్, మ్యాడగోని శ్రీకాంత్, బోడకుంట నరేశ్, తీర్థాల కుమార్, గుండేటి మధు, చర్లపల్లి సురేశ్, పోలోజు రమేశ్ పాల్గొన్నారు.

జూలపల్లి, ఫిబ్రవరి 25 : పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వృద్ధులు, దివ్యాంగులు,రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యుడు కత్తెర్ల శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తొగరు శ్రీనివాస్, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కొండపెల్లి కృష్ణమూర్తి, నాయకులు పాల్గొన్నారు. జూలపల్లిలో జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పెద్దాపూర్‌లోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో కేసీఆర్ సేవా దళం జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశం ఆధ్వర్యంలో పూజలు చేశారు.

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 25 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 25: కాల్వశ్రీరాంపూర్‌లో ఎంపీపీ నూనేటి సంపత్, ఎంపీటీసీలు దేవయ్య, రాంచంద్రం, నాయకులు మల్లారెడ్డి, నిదానపురం దేవయ్య, జూకంటి అనిల్, చందు, సతీష్, శ్రీనివాస్, జిన్నా రాంచంద్రరెడ్డి, సారంగపాణి, తిరుపతి, సదానందం తదితరులు కేక్ కట్ చేశారు.

ఎలిగేడులో...

ఎలిగేడు, ఫిబ్రవరి 25: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్‌చేశారు. ఇక్కడ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచులు మాడ కొండాల్‌రెడ్డి, రాజనర్సయ్య, సతీశ్, రవి, పోచాలు, ప్రవీణ్, తిరుపతి, అంజయ్య కార్యకర్తలున్నారు.

సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి 25 : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు భారీ కేక్ కట్ చేశారు. గర్రెపల్లి, భూపతిపూర్‌తో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు వేడుకలు జరిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, నాయకులు పాల రామారావు, బుర్ర శ్రీని వాస్‌గౌడ్, తాళ్లపెల్లి మనోజ్ గౌడ్, దీకొండ భూమేశ్, కౌన్సిలర్లు గుర్రాల శ్రీనివాస్, కూకట్ల గోపి, అనుమాల బాపురావు, రాజమల్లయ్య, గడ్డం మహిపాల్‌రెడ్డి, పల్ల సురేశ్, తిప్పారపు దయాకర్, శీలం శంకర్, మల్లికార్జున్ తదితరులున్నారు.

రాజారాం సింగ్ మృతి తీరనిలోటు

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 25: పెద్దపల్లి పట్టణానికి చెందిన ఠాకూర్ రాజారాం సింగ్ మృతి బీజేపీకి తీరని లోటని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి కంటతడి పెట్టారు. రాజారాం సింగ్ శనివారం హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆదివారం రాజారాం సింగ్ మృత దేహా నికి గుజ్జులతో పాటు ఆ పార్టీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. బీజేపీ నాయకులు పిన్నింటి రాజు, గాగిరెడ్డి మల్లారెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్ రావు, రాపర్తి గోపి, బాలాజీసింగ్, ఠాకూర్ రాం సింగ్, పల్లె సదానందం, జంగ చక్రధర్‌రెడ్డి, కార్యకర్తలు నివాళులర్పించారు.

బీఆర్ఎస్ నేత నల్ల మనోహర్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

భూ దాతకు సన్మానం

జూలపల్లి, ఫిబ్రవరి 25 : మండల కేంద్రంలో వైకుంఠ ధామం నిర్మాణానికి భూమి కొనుగోలు చేసి అప్పగించిన బీఆర్ఎస్ నేత నల్ల మనోహర్‌రెడ్డిని ఆదివారం శ్రీ రాజరాజేశ్వస్వామి ఆలయంలో గ్రామస్తులు సన్మానించారు. స్థానికంగా ప్రభుత్వ భూమి అందుబాటులో లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న మనోహర్‌రెడ్డి ప్రైవేట్ స్థలం కొనుగోలు చేసి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మాజీ సర్పంచ్ పొట్టాల మల్లేశం, నాయకులు నాడెం మల్లారెడ్డి, బండి స్వామి, లెక్కల వజ్రారెడ్డి, భగవాన్‌సింగ్, అమరగాని పర్శరాములు, బండి రాజయ్య, బెజ్జంకి రమేశ్, పాశం మల్లయ్య, గంగిపెల్లి శ్రీనివాస్, కూసి రాజయ్య, చింతమల్ల వీరయ్య, అమురాజి శంకర్ పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై కాంగ్రెస్ సంబురాలు

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 25: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ. 126 కోట్ల నిధులు మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరిపారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేశ్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్ మహంకాళి స్వామి సీఎం రేవంత్‌రెడ